క్లుప్తంగా

కల్యాణం.. కమనీయం



తలంబ్రాలు ఘట్టం నిర్వహిస్తున్న అర్చకులు

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి సోమవారం నిత్య కల్యాణం విశేషంగా జరిగింది. ఆలయ బేడామండపంలోని వేదికపై స్వామివారి ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి,భూదేవిలను అధిష్టంపజేశారు. విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం, సంకల్పం, కంకణధారణ, యజ్ఞోపవీతం, జీలకర్రబెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాలు ఘట్టాలతో కల్యాణం కమనీయంగా నిర్వహించారు. ఉభయదాతలకు స్వామివారి ప్రసాదం, శేష వస్త్రాలు అందజేశారు. అర్చకులు సాతులూరి నంసింహాచార్యులు, ఆత్మకూరి రవి తదితరులు కార్యక్రమాన్ని నిర్వహించారు.

నమో శివరుద్రాయ



ఉమాచంద్రమౌళేశ్వరస్వామి

సింహాచలం: అడవివరం దరి విజినిగిరిపాలెంలోని ఉమా చంద్రమౌళీశ్వరస్వామి ఆలయంలో సోమవారం పరమేశ్వరుడికి విశేషంగా అభిషేకాలు, పూజలు నిర్వహించారు. భక్తులు భారీగా తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు. స్వామికి బిల్వపత్రాలతో పూజలు చేశారు. ఉమాదేవి అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. పలురకాల పుష్పాలతో స్వామిని అలంకరించారు. ఆలయ అర్చకులు ద్వాదశి సోదరులు, ఉదయ్‌కృష్ణశర్మ ఆధ్వర్యంలో పూజలు జరిగాయి.

300 మందికి వైద్య పరీక్షలు



రోగికి వైద్య పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

పరవాడ: ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ముత్యాలమ్మపాలెంలో బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.శిబిరంలో పాల్గొన్న 300 మంది రోగులకు వైద్య సిబ్బంది వైద్య పరీక్షలు జరిపి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర మోహన్, నాయకులు నాదేళ్ల జ్యోతి, డి.నాగరాజు, డి.పరమేశ్వరరావు, పట్టాబి ప్రసాద్, ముత్యాల అప్పారావు, సతీష్, పెందుర్తి నియోజకవర్గ కన్వీనర్ గొర్లి రామునాయుడు, బీఎంఎస్ నాయకులు వాసుపల్లి సోమశేఖర్, రామకృష్ణ పాల్గొన్నారు.

అంకిత భావం అవసరం



కళాశాల పరిసరాలు పరిశుభ్రం చేస్తున్న విద్యార్థులు

సబ్బవరం: విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడంతో పాటు సమాజ సేవపై అంకిత భావం కలిగి ఉండాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. సీతాలక్ష్మి అన్నారు. మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి పురస్కరించుకుని కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో సోమవారం కళాశాల ప్రాంగణంలో శ్రమదానం నిర్వహించారు. పరిసరాలను శుభ్రపరిచారు. ఆమె మాట్లాడుతూ గాంధీ కలలను సాకారం చేసేందుకు విద్యార్థులంతా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శంకర్, అధ్యాపకుడు వీవీ గోపాలకృష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి గణేష్ పాల్గొన్నారు.

కనకమహాలక్ష్మికి అష్టదళ పద్మారాధన నేడు

డాబాగార్డెన్స్: విశాఖ వాసుల ఆరాధ్యదైవం కనకమహాలక్ష్మి అమ్మవారికి 108 స్వర్ణ పుష్పాలతో మంగళవారం అష్టదళ పద్మారాధన నిర్వ హించనున్నారు. ఉదయం 7 నుంచి 8 గంటల వరకు నిర్వహించనున్న ఈ ప్రత్యేక పూజలో పాల్గొనదలచే భక్తులు రూ.1,116 చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలి. వివరాలకు 0891-2711725, 2566514 నంబర్లకు ఫోన్ చేయవచ్చు.

గ్రామాల అభివృద్ధితోనే దేశ ప్రగతి

- ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్
- ఘనంగా గాంధీజయంతి వేడుకలు



సబ్బవరంలో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ సూర్యకుమారి తదితరులు



పెందుర్తి మండల పరిషత్ కార్యాలయం వద్ద బాపూజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అదీప్‌రాజ్



గాంధీజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కర్రి అప్పలస్వామి



అడవిరంలో గాంధీజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కొలుసు ఈశ్వరరావు, నాయకులు



గాంధీజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గ్రంథాలయాధికారి నరసింహం, పాఠకులు



నివాళులర్పిస్తున్న ఎన్టీపీసీ ప్రాజెక్టు హెడ్ సంజయ్‌కుమార్ సిన్హా, ఉన్నతాధికారులు

సింహాచలం: గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం ప్రగతిబాట పడుతుందని మొట్టమొదటి సారిగా తెలిపింది జాతిపిత మహాత్మాగాంధీజీ అని ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని సోమవారం పెందుర్తి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని మహాత్ముడి విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ సూచించిన అహింసా మార్గం ఎంతో గొప్పదన్నారు. ఆయన బాటలో ప్రతీ ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. గ్రామాల అభివృద్ధితోనే దేశం అభివృద్ధి చెందుతుందని గాంధీజీ చెప్పిన మాటలను సాకారం చేసే దిశగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనను గ్రామస్థాయికి తీసుకొచ్చారన్నారు. గ్రామ, వార్డు సచివాలయాలు నెలకొల్పి ప్రజల ముంగిటకే పాలన తెచ్చారని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ నాగమణి, జెడ్పీటీసీ దేవి, 95వవార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు, వైఎస్సార్‌సీపీ పెందుర్తి మండల అధ్యక్షుడు నక్క కనకరాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దేవిసాంబ, పీఏసీఎస్ చైర్మన్ శరగడం నరసింహమూర్తి, ఎంపీటీసీలు గొల్లవిల్లి రమణ, వైఎస్సార్‌సీపీ నాయకలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

◆ గాంధీనగర్‌లోని మహాత్ముడి విగ్రహానికి వార్డు 98వ వార్డు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు కొలుసు ఈశ్వరరావు పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు కర్రి సత్తిబాబు, ఆదిరెడ్డి, తెడ్లపు మహేష్, నగిరెడ్డి వెంకటరావు, కొణపల సత్యనారాయణ మాస్టారు పాల్గొన్నారు.

◆ అడవివరం కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు కర్రి అప్పలస్వామి గాంధీనగర్‌లో ఉన్న బాపూజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు బంటుబిల్లి మహేష్, డైరెక్టర్లు కొలుసు గురునాథరావు, మజ్జి ధర్మా, ఆకుల నాగరాజు, లండ రమణ,ఉద్యోగులు పాల్గొన్నారు.

◆ అడవివరం గ్రంథాలయంలో బాపూజీ చిత్రపటానికి గ్రంథాలయాధికారి ఎస్.వి.నరసింహం పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయ రీడర్స్ ఫోరం అధ్యక్షుడు బి.బి.రాజేంద్రప్రసాద్, రిటైర్డ్ మాస్టారు సీహెచ్.సూర్యనారాయణరాజు, పాఠకులు పి.మల్లేశ్వరరావు, హరీష్, వరలక్ష్మి, సూర్యమోహన్, అజయ్,భాస్కర్,బాలాజీ పాల్గొన్నారు.

గాంధీజీ విగ్రహావిష్కరణ

అగనంపూడి: జీవీఎంసీ 85వ వార్డు గొన్నవానిపాలెం శ్రీ అభయాంజనేయస్వామి ఆలయ గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్మించిన మహాత్మాగాంధీ విగ్రహాన్ని ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ ఆవిష్కరించారు. అనంతరం ఫార్మాకాలనీ వైద్యులు డాక్టర్ తాతాజీ సహకారంతో అమ్మ బ్లడ్ బ్యాంక్ సారథ్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ ప్రతినిధులు గొన్నా శ్రీనివాసరావు, గొన్నా విద్యా సంస్థల చైర్మన్ గొన్నా హేమచంద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీపీసీలో..

పరవాడ: సింహాద్రి ఎన్టీపీసీ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మగాంధీజీ జయంతి వేడుకలను సోమవారం సంఘమమ్ హాల్లో ఘనంగా నిర్వహించారు. మహాత్మగాంధీ చిత్రపటానికి సంస్థ ప్రాజెక్టు హెడ్ సంజయ్‌కుమార్ సిన్హా పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో సీజీఎం గోవిందరాజన్, జీఎంలు, హెచ్ఆర్‌లు, సీఐఎస్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ స్వరాజ్యం జగనన్నతోనే సాధ్యం

సబ్బవరం: మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోనే సాధ్యమైందని ఎంపీపీ బోకం సూర్యకుమారి అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలోని మహాత్మా గాంధీ విగ్రహానికి ఆమె పూలమాలలు వేసి ఘనం నివాళులర్పించారు.అలాగే మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి కావడంతో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సూర్యకుమారి మాట్లాడుతూ మహాత్ముడు కలలుగన్న విధంగా స్థానిక పరిపాలనను సీఎం జగన్ మోహన్‌రెడ్డి అందుబాటులోకి తెచ్చారన్నారు.గ్రామ సచివాలయాలు,రైతు భరోసా కేంద్రాలు,జగనన్న హెల్త్ క్లినిక్‌లతో పాటు అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. ఎంపీడీవో రమేష్ నాయుడు మాట్లాడుతూ గాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చొక్కాకుల గోవింద్, బీసీసెల్ జిల్లా అధ్యక్షుడు కొటాన రాము, మాజీ ఎంపీపీ సబ్బవరపు ముత్యాలనాయుడు, నాయకులు బోకం రామునాయుడు, సబ్బవరపు నారాయణమూర్తి,బోను గంగునాయుడు,మోపాడ అప్పారావు,బండారు ఎను,బైలపూడి దేముడు బాబు,ఉగ్గిన గంగునాయుడు,గొర్లి కనకరాజు,మామిడి కొండాజీ తదితరులు పాల్గొన్నారు.



గొన్నవానిపాలెంలో మహాత్మాగాంధీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అదీప్‌రాజ్

సమస్యలు పరిష్కరించాలని గాంధీ విగ్రహానికి వినతి



గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న సమగ్ర శిక్ష, కేజీబీవీ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు

సబ్బవరం: అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యలు పరిష్కరించాలని సమగ్ర శిక్ష, కేజీబీవీల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్,పార్టు టైం ఉద్యోగులు డిమాంగ్ చేశారు. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని సోమవారం సబ్బవరం మండల పరిషత్ పాఠశాలలోని గాంధీజీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు.సమగ్ర శిక్ష, కేజీబీవీల్లో పనిచేస్తున్న అన్ని విభాగాల ఉద్యోగులను రెగ్యులర్ చేయాలన్నారు.వినతిపత్రం అందజేసిన వారిలో ఎం. మహేష్, ఎస్. నాగమణి,ఆర్. రాము,కె.ముత్యాలనాయుడు, కళాభారతి తదితరులు ఉన్నారు.

భగవంతుడి సన్నిధిలో మోగింపా?

- టీడీపీ శ్రేణులపై అధికారులు చర్యలు తీసుకోవాలి
- వైఎస్సార్‌సీపీ నాయకుల డిమాండ్



సమావేశంలో మాట్లాడుతున్న కొలుసు ఈశ్వరరావు

సింహాచలం: సింహగిరి కొండపై గత నెల 30న 98వ వార్డు టీడీపీ శ్రేణులు మోత మోగింపు కార్యక్రమం నిర్వహించడం వారి అత్యుత్సాహానికి నిదర్శనంగా నిలుస్తోందని 98వ వార్డు వైఎస్సార్‌సీపీ నాయకులు దుయ్యబట్టారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో అడ్డంగా దొరికి జైలులో ఉన్న చంద్రబాబుకు మద్దతుగా పవిత్ర పుణ్యక్షేత్రం సింహగిరిపై మోతమోగింపు చేసిన టీడీపీ నాయకులపై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అడవివరంలో సోమవారం 98వ వార్డు వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు కొలుసు ఈశ్వరరావు మాట్లాడుతూ టీడీపీ నేత పాశర్ల ప్రసాద్, కార్పొరేటర్ పి.వి.నరసింహంలకు దైవసన్నిధిలో రాజకీయ కార్యక్రమాలు చేయకూడదన్న విషయం తెలియదా అని ప్రశ్నించారు. ఆలయ మర్యాదలను వారు అపవిత్రం చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీశారన్నారు. టీడీపీ నాయకులు బేషరతుగా భక్తులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మోత మోగింపు కార్యక్రమానికి పాల్పడినవారిపై సింహాచలం దేవస్థానం అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కర్రి సత్తిబాబు, ఆదిరెడ్డి, నాగరాజు, మహేష్, రమణ, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంక్ ప్రారంభం



మంచినీటి ట్యాంక్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అదీప్‌రాజ్

అగనంపూడి: జీవీఎంసీ 85వ వార్డు అగనంపూడి సమీపంలోని గొన్నవానిపాలెం గ్రామంలో శ్రీ అభయాంజనేయస్వామి ఆలయ, గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్మించిన మంచినీటి ట్యాంక్‌ను పెందుర్తి ఎమ్మెల్యే ఎ.అదీప్‌రాజ్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వమే అన్ని కార్యక్రమాలు చేయాలని ఎదురు చూడకుండా గ్రామ యువత, కమిటీ నాయకులు సంయుక్తంగా దాతల సహకారంతో మంచినీటి ట్యాంక్ ఏర్పాటు చేయడంతో పాటు యువత కోసం షటిల్ కోర్టు నిర్మించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు గొన్నా శ్రీనివాసరావు, హేమచంద్ నాయుడు, గుమ్మాల శ్రీనివాసరావు, టి.వెంకటరమణ, గొన్నా బొరయ్యనాయుడు జితేంద్ర సాయి తదితరులు పాల్గొన్నారు.

గంజాయి తరలిస్తున్న ముగ్గురి అరెస్ట్

10 కిలోల గంజాయి, 3 సెల్‌ఫోన్లు, రెండు స్కూటీల స్వాధీనం

సీతమ్మధార: అక్రమంగా గంజాయి తరలిస్తున్న ముగ్గురు యువకులను పోర్ట్‌టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారు తెలిపిన వివరాలిలా.. అల్లూరి సీతారామరాజు జిల్లా, పెడబయలు మండలం, బండపల్లి గ్రామానికి చెందిన జంపరంగి శంకరరావు, శ్రీమంజునాథ, అనకాపల్లి జిల్లా కొత్తకోటకు చెందిన కె.గణేష్ కలిసి నగరానికి గంజాయి తరలిస్తున్నారు. కైలాసపురం రోడ్డులో అనుమానస్పదంగా వారు కనిపించడంతో పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా.. గంజాయి ఉన్నట్లు తేలింది. ముగ్గురిని అరెస్ట్ చేసి 10 కిలోల గంజాయితో పాటు మూడు సెల్‌ఫోన్లు, రెండు స్కూటీలు స్వా. దీనం చేసుకున్నారు. ఎస్ఐ వెంకటరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వాడవాడలా అన్నసమారాధనలు



అన్నప్రసాదం వడ్డిస్తున్న 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు

సింహాచలం: వినాయక ఉత్సవాల్లో భాగంగా పలు గ్రామాల్లో అన్నసమారాధనలు నిర్వహిస్తున్నారు. జీవీఎంసీ 95వవార్డు గవరపాలెంలో స్టైలిష్ స్టార్ గ్రూప్ ఆధ్వర్యంలో సోమవారం భారీ అన్నసమారాధన నిర్వహించారు. వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం అందజేశారు. గణనాథుడిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. కార్యంకమంలో 95,96,97వార్డుల జేసీఎస్ ఇన్‌చార్జిలు చందు, కాళ్ల సురేష్, బొడ్డేటి జగదీష్, స్టైలిష్‌స్టార్ సభ్యులు నరేంద్ర కుమార్, చందు తదితరులు పాల్గొన్నారు.

లగిశెట్టిపాలెంలో..

సబ్బవరం: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావం పెంపొందించుకోవాలని వైఎస్సార్‌సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు పాలిశెట్టి సురేష్ రాజ్ అన్నారు. ఆరిపాక శివారు లగిశెట్టిపాలెం కాలనీలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం పాలిశెట్టి సురేష్ రాజ్, కాలనీ యువకులు ఆధ్వర్యంలో నిర్వహించన భారీ అన్నసమారాధనను పాలిశెట్టి సురేష్ రాజ్ ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాలిశెట్టి పార్వతి, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీ యువకులు పాల్గొన్నారు.

మా వాకర్స్ క్లబ్ వితరణ



లయోలా వృద్ధాశ్రమ నిర్వాహకుడికి సరకులు అందిస్తున్న బాలచెన్నయ్య, క్లబ్ సభ్యులు

మురళీనగర్: మురళీనగర్ మా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గాంధీ జయంతి సందర్భంగా పెందుర్తి సమీపంలోని లయోలా వృద్ధాశ్రమం, సుజాతనగర్‌లోని ఆకార్ బాలికల సంరక్షణ కేంద్రాలను సభ్యులు సందర్శించారు. అక్కడ ఆశ్రయం పొందతున్న వారికి రూ.25 వేల విలువ చేసే ఎనిమిది రకాల నిత్యావసర సరకులు, రెండు రకాల పళ్లు నిర్వాహకులకు అందించారు. కార్యక్రమంలో క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు పల్లా చంద్రమౌళి, పూర్వపు అధ్యక్షుడు అన్నెపు దామోదరరావు, ప్రస్తుత అధ్యక్షు బాలచెన్నయ్య, కార్యదర్శి అప్పలకొండ, కమిటీ సభ్యులు సతీష్, మోహన్, ప్రకాష్, భానుప్రకాష్, సత్యనారాయణ, రామారావు, నరసింగరావు, సర్వరాజు పాల్గొన్నారు.

రేపటి నుంచి జిల్లాలో శౌర్య జాగరణ యాత్ర

సీతమ్మధార: యువతలో దేశభక్తి విలువలు పెంపొందించేలా దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న శౌర్య జాగరణ యాత్ర జిల్లాలో ఈ నెల 4 నుంచి 10 వరకు జరుగుతుందని విశ్వహిందూ పరిషత్ విశాఖ నగర ఉపాధ్యక్షుడు నారాయణరావు తెలిపారు. గురుద్వారా దరి ఒక హోటల్‌లో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ యాత్ర దేశవ్యాప్తంగా ఐదు లక్షల గ్రామాల్లో చేపడుతున్నారన్నారు. విశ్వహిందూ పరిషత్ ఆవిర్భవించి 60 ఏళ్లు కావస్తున్నా సందర్భంగా యాత్ర కొనసాగుతుందని చెప్పారు. దేశభక్తుల త్యాగాలను నేటి తరానికి తెలియజేయడమే యాత్ర ఉద్దేశమని పేర్కొన్నారు. తగరపువలస, ఆనందపురం, భీమిలి, సింహాచలం, విశాఖ సిటీ, గాజువాక, స్టీల్‌ప్లాంట్, అనకాపల్లిలో యాత్ర జరుగుతుందని వివరించారు. సమావేశంలో నగర కార్యదర్శి అప్పలరాజు, రాష్ట్ర మఠ్ మందిర్ టోలిపుడి పెద్దిశర్మ, టి.పి.వెంకటేశ్వర్లు, బీజేపీ ధార్మిక సెల్ రాష్ట్ర కో-కన్వీనర్ విజయఫణి, రవీంద్ర పాల్గొన్నారు.

ఘనంగా విద్యుత్ భద్రతా దినోత్సవం



ప్రతిజ్ఞ చేస్తున్న ఈపీడీసీఎల్ ఉద్యోగులు

సింహాచలం: పెందుర్తి ఈపీడీసీఎల్ కార్యాలయంలో సోమవారం విద్యుత్ భద్రతా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ ఉద్యోగులు విధి నిర్వహణలో భద్రకు అత్యంత ప్రాధాన్యం ఇస్తామని ప్రతిజ్ఞ చేశారు. భద్రతా పరికరాలైన ఎర్త్‌రాడ్స్,హెల్మెట్, గ్లౌజులు, స్టేఫ్టీ బూట్లు, సేఫ్టీ బెల్టు బాధ్యతగా ఉపయోగించేలా కృషి చేస్తామన్నారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా కృషి చేస్తామన్నారు. ఈపీడీసీఎల్ ఏఈ రవి ఏర్పాట్లు పర్యవేక్షించారు.

పింఛన్ అందజేత



వరలక్ష్మికి పింఛన్ సొమ్ము అందజేస్తున్న ఉప సర్పంచ్ వెంకటలక్ష్మి

పరవాడ: మండలంలో పెదముషిడివాడ గ్రామానికి చెందిన పి.వరలక్ష్మి కొంత కాలంగా డయాలసిస్ వ్యాధితో బాధపడుతోంది. దీంతో ఆమెకు పడుతున్న రూ.10 వేల పింఛన్ మంజూరు చేసింది. ఆ సొమ్మును సోమవారం గ్రామ ఉప సర్పంచ్ అలమండ వెంకటలక్ష్మి అందజేశారు. కార్యక్రమంలో వలంటీర్లు జి.వెంకటలక్ష్మి, పావని పాల్గొన్నారు.

ఏయూ విద్యార్థిని మౌనికకు గోల్డ్ మెడల్

ఆరిలోవ: ఆంధ్ర విశ్వవిద్యాలయంలో 2021-23 సంవత్సరంలో ఎమ్మెస్సీ సైకాలజీలో నగరంలోని అక్కయ్యపాలేనికి చెందిన తూము సాయి రాగ మౌనిక కోర్సు పూర్తి చేసి బంగారు పతకం సాధించారు. ఇటీవల విడుదలైన ఫలితాల్లో ఆమె సైకాలజీ విభాగంలో మొదటి ర్యాంక్ సాధించినట్లు విభాగాధిపతి ఎం.వి.ఆర్.రాజు తెలిపారు. ఈ ఏడాది డిసెంబర్‌లో జరగనున్న స్నాతకోత్సవంలో విద్యార్థినికి గోల్డ్ మెడల్ బహూకరించనున్నట్లు ఏయూ వర్గాలు పేర్కొన్నాయి.

అందరి సహకారంతో కాలుష్య నియంత్రణ



ఆటోలో జీవీఎంసీ గాంధీ పార్కు వద్దకు చేరుకున్న మేయర్ హరివెంకటకుమారి



విద్యుత్ వాహనంపై చేరుకున్న జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ

డాబాగార్డెన్స్: కాలుష్య నియంత్రణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ పిలుపునిచ్చారు. నగర కాలుష్య నియంత్రణలో భాగంగా సోమవారం మేయర్ తన క్యాంపు కార్యాలయం నుంచి ప్రజా రవాణా ఆటోలో ప్రయాణించగా, జీవీఎంసీ కమిషనర్ విద్యుత్ వాహనంపై ప్రయాణించి జీవీఎంసీ సెంట్రల్ పార్క్ వద్ద గల మహాత్మా గాంధీ విగ్రహం వద్దకు చేరుకుని.. జాతిపిత, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలుష్య రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని కోరారు. నగరంలో శబ్ద, వాయు కాలుష్యం విపరీతంగా పెరుగుతున్న దృష్ట్యా నగర ప్రజలు సాధ్యమైనంత వరకు ప్రజా రవాణా, కాలుష్య రహిత వాహనాలు వినియోగించాలని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు.

దయాల్‌బాగ్‌లో ఫుట్‌వేర్ ప్రదర్శన

ఆరిలోవ: జీవీఎంసీ 9వ వార్డు విశాలాక్షినగర్‌లో దయాల్‌బాగ్ ఇన్‌స్టిట్యూట్‌లో సోమవారం చెప్పుల(ఫుట్‌వేర్) ప్రదర్శన, విక్రయాలు నిర్వహించారు. స్త్రీ, పురుషులకు సంబంధించిన చెప్పులు, షూలు, విక్రయించారు. వినియోగదారులతో ఈ ప్రదర్శన కళకళలాడింది. సుమారు రూ.1.50 లక్షలు విలువ చేసే వస్తువులు విక్రయించినట్లు ప్రదర్శన కమిటీ చైర్మన్ కె.ఎస్.ప్రకాష్‌రావు, దయాల్‌బాగ్ ఇన్‌స్టిట్యూట్ ప్రతినిధి దక్షిణమూర్తి తెలిపారు.

నేర నియంత్రణలో భాగస్వాములు కండి



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సీఐ సాయి

మద్దిపాలెం: నేరాల నియంత్రణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కంచరపాలెం ఐదో పట్టణ సీఐ ఎస్.సాయి పిలుపునిచ్చారు. కైలాసపురం, కస్తూరినగర్ తదితర ప్రాంతాల్లో నేర నియంత్రణపై సోమవారం రాత్రి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి స్థానికులకు అవగాహన కల్పించారు.ఆయా ప్రాంతాల్లో అపార్ట్‌మెంట్ వాసులతోపాటు స్థానికులు సంఘాలుగా ఏర్పడి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. తద్వారా నేరాలకు పాల్పడే వారిని త్వరితగతిన గుర్తించి నియంత్రించవచ్చన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ రవికిషోర్, పెద్ద ఎత్తున స్థానికులు పాల్గొన్నారు.